ANTI-DRUG DRIVE PROGRAMME
(IN VIEW OF ANTI-DRUG AWARENESS WEEK)

IN ASSOCIATION WITH AP TASK FORCE

19TH DECEMBER, 2020.




Inviting the Guests by Dr. JV Chalapathi Rao, Lecturer in Telugu



Sri E. Vara Prasad, Principal, honoured with a bouquet



Dr. K. V. Srinivasa Rao, A.D.C.P, Task Force, honoured with a bouquet




Dr. P. Krishna Das, Psychiatrist, honoured with a bouquet




Dr. P. Krishna Das, Psychiatrist addressing the students




Talk by Dr. K. V. Srinivasa Rao, A.D.C.P, Task Force







Skit performance











Felicitation to the Guests




Dr. K. V. Srinivasa Rao, and his team interacted with the students



Press coverage

# RALLY











## మత్తుకు యువత బానిస కావద్దు

- కలెక్టర్ ఇంతియాజ్
- నషాముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

విజయువాడ సిటీ, నవంబరు 30 (ప్రభ న్యూస్) : యువత మత్తు పదార్ధాలు, డ్రగ్స్ వంటి చెడు వ్యవసానలకు దూరంగా ఉండి జీవిత లక్ష్యంవైపు పయనించాలని జిల్లా కలెక్టర్ ఇంతియాజ్ చెప్పారు. నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా మత్తుపదార్ధాలు, మాదకద్రవ్యాల వినియోగం, వాటి వల్లఅనర్దాలపై అవగాహన కలిగించే సైకిల్ ర్యాలీని సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఇంతియాజ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువత మత్తు ఎదార్ధాలు, మాదకద్రవ్యాలవైపు మొగ్గుచూపడం ఆందోళన కలిగిస్తోందన్నారు. యువత వీటికి ఆకర్షణకు గురై ఒకసారి అలవాటుపడితే దానినుంచి బయటకురావడం కష్టమన్నారు. కొంతమంది స్వార్ధపరులు యువతనే టార్గెట్ చేసుకుని మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలను అరికట్టడంతో పాటు యువతను కాపాడేందుకు నషాముక్త భారత్ అభియాన్ ప్రచారాన్ని చేపట్టిందన్నారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారిత విభాగం దేశంలో 272 జిల్లాలను మాదకద్రవ్యాలు ఎక్కువగా తీసుకునే ప్రాంతాలుగా గుర్తించిందన్నారు. అందులో మన రాష్ట్రంలో ఉభ యగోదావరి, విశాఖపట్నం, కృష్ణాజిల్లాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో వీటిని నియంత్రణకు జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతనన జిల్లాస్థాయి నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కమిటీతో పాటు డివిజన్ స్థాయిలో కూడా కమిటీ ఏర్పాటయ్యాయన్నారు. మాదకద్రవ్యాల వినియోగం, సరఫరా మూలాలను గుర్తించేందుకు పోలీసు, ఆరోగ్య, న్యాయ, విద్యాశాఖలు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీల నుంచి 50 మంది మాస్టర్ వలంటీర్లను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో నోడల్ అధికారిని కూడా ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యంగా కళాశాలల్లో ప్రత్యేక క్లబ్‌లు ఏర్పాటు చేసి మత్తు పదార్ధాల వల్ల నష్టాలపై విద్యార్ధులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరమని కలెక్టర్ తెలిపారు. మత్తుకు బానిసలైతే ఆ పదార్ధాలు దొరకనప్పుడు నేర ప్రవృత్తి అలవడే ప్రమాదం ఉందని తెలిపారు. మాదక ద్రవ్యాల వి క్రయాలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌నిఘా ఉంటుందన్నారు. విజయవాడ, మచిలీపట్నంలలో డ్రగ్ డి- ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అడిషినల్ సీపీ కెవి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్లు ఎల్ శివశంకర్, కె మోహన్ కుమార్, నషాముక్త భారత్ అభియాన్ ప్రచారకమిటీ కన్వీనర్ ఏవిడి నారాయణరావు, ఎస్ఆర్ఆర్ కళాశాల, కెబిఎన్ కళాశాలలప్రిన్సిపల్స్, విద్యార్ధులు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ఇంతియాజ్ తదితరులు

విజయవాడ ఆంధ్రప్రభ Tue, 01 December 2020 https://epaper.prabhanews.com/c/56718990



## యువత మత్తుకు దూరంగా ఉండాలి : కలెక్టర్

**విజయవాడ సిటీ:** యువత మత్తు పదార్ధాలు, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రుల నిత్యపర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ ఇంతియాజ్ సూచించారు. నషా ముక్త భారత్ అభియాన్ ప్రచార కార్య క్రమంలో భాగంగా మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం వాటి దుష్పరిణామాలపై అవగాహన కలిగించే సైకిల్ ర్యాలీని సోమవారం తన క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ ప్రారంభించారు. అడిషనల్ ఎస్పీ కెవి.శ్రీనివాసులు, జేసీ. ఎల్.శివశంకర్, కె.మోహన్‌కుమార్, నషాముక్త భారత్ అభియాన్ ప్రచార కమిటీ కన్వీనర్ ఏవిడి.నారాయణరావు, ఎస్ఆర్ ఆర్, కేబీఎన్ కళాశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీలో కలెక్టర్ ఇంతియాజ్

ఆంధ్రజ్యోతి Tue, 01 December 2020 https://epaper.andhrajyothy.com/c,

## NEWSPAPER CLIPPINGS

# జీవితాలను నాశనం చేసుకోవద్దు

ఏడీసీపీ (టాస్క్‌ఫోర్స్)
కేవీ శ్రీనివాసరావు




వన్‌టౌన్: మాదక ద్రవ్యాలు ఇతర వ్యసనాలతో విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని ఏడీసీపీ (టాస్క్‌ఫోర్స్) డాక్టర్ కేవీ శ్రీనివాసరావు అన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని కేబీఎన్ కళాశాల ప్రాంగణంలో విజయవాడ పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వంద మందిలో 25 మంది వివిధ వ్యసనాలకు అలవాటు పడుతున్నారన్నారు. పిల్లల చర్యలను తల్లి దండ్రులు గమనిస్తుండాలన్నారు. విద్యాసంస్థల్లోనూ సరైన పర్యవేక్షణ ఉండాలని సూచించారు. మానసిక వైద్య నిపుణులు కృష్ణదాసు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మవిశ్వాసం, మంచి సంకల్పంతో వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. టాస్క్‌ఫోర్స్ ఏసీపీలు జీవీ రమణమూర్తి, వీఎస్ఎన్ వర్మలు మాట్లాడారు. త్రీజే బృందం మీ కోసం మీరే మారాలి పేరుతో లఘు నాటికను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ వరప్రసాద్, టూటౌన్ పోలీసుస్టేసన్ సీఐ ఉమర్, టాస్క్‌ఫోర్స్ సీఐ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

మరణం ప్రకృతి

సాక్షి Sun, 20 December 2020
https://epaper.sakshi.com/c/57147689

# యువత మత్తుకు దూరంగా ఉండాలి



కేబీఎన్ కళాశాలలో మాట్లాడుతున్న ఏడీసీపీ శ్రీనివాసరావు



ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాలలో మాట్లాడుతున్న ఏసీపీ విజయపాల్

**వన్‌టౌన్, డిసెంబరు 19 :** యువత మాదక ద్రవ్యాలు, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని టాస్క్‌ఫోర్స్ ఏడీసీపీ డాక్టర్ కె.వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 15 నుంచి 22 వరకు నగరంలో నిర్వహిస్తున్న యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం శనివారం కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో జరిగింది. ప్రముఖ సైకాలజిస్టులు కృష్ణదాస్, శంకర్, ఎన్‌డీపీఎస్ కోర్టు (పీపీ) అశోక్ కుమార్ మాట్లాడుతూ స్కూల్, కాలేజీ యాజమాన్యాలు, తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలన్నారు.త్రీజే గ్రూపు నాగరాజు బృందం ఆధ్వర్యంలో 'మీ కోసం మీరే మారాలి' అనే లఘు నాటిక ప్రదర్శించారు.

● **ఉయ్యూరు :** మాదక ద్రవ్యాలు, మత్తుపదార్థాల వినియోగం వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి యువత బంగారు భవిష్యత్‌ను చేజేతుల నాశనం చేసుకోవద్దని విజయవాడ ఈస్ట్ జోన్ ఏసీపీ కె.విజయ్‌పాల్ అన్నారు. యాంటీ-డ్రగ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉయ్యూరు ఏజీఅండ్ఎస్‌జీఎస్ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ నాగప్రసాద్, పట్టణ ఎస్సై షరీఫ్ అహ్మద్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sun, 20 December 2020
https://epaper.andhrajyothy.com/c/5

# మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

వన్‌టౌన్, డిసెంబర్ 19(ప్రభ న్యూస్): మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని.. ఆర్థికంగా నష్టపోతారని.. కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని టాస్క్ ఫోర్స్ ఏడిసిపి కె.వి.శ్రీనివాసరావు అన్నారు. యాంటీ డ్రగ్స్ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం కెబిఎన్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్టు కృష్ణదాస్, శంకర్, ఎన్ డి పి ఎస్ కోర్టు (పి.పి) జి.అశోక్ కుమార్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాలను వివరించారు. పలు చట్టాల గురించి తెలియజేసి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు ఆకర్షితులు అవ్వకుండా స్కూల్, కాలేజీ యాజమాన్యాలు, తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని తెలిపారు. త్రీజే గ్రూపు నాగరాజు బృందం కోసం మీరే మారాలిఅనే లఘు నాటిక రూపంలో మాదక ద్రవ్యాల బారిన పడితే జరిగే అనర్థాలను కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఈ కార్యక్రమంలోటాస్క్ ఫోర్స్ ఏసిపిలు జి.వి.రమణమూర్తి, విఎస్ఎన్ వర్మ, టాస్క్ ఫోర్స్ సీఐ పి.కృష్ణమోహన్,టూటౌన్ సీఐ ఉమర్,కె.బి.ఎన్. కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వరప్రసాద్, కె.బి.ఎన్.కళాశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




సదస్సులో మాట్లాడుతున్న ఏడీసీపీ శ్రీనివాసరావు

Sun, 20 December 2020
https://epaper.prabhanews.com/c/57163007

ఈనాడు
epaper.eenadu.net

# నీ కోసం నువ్వే మారాలి

## మాదకద్రవ్యాలపై నాటిక ప్రదర్శన




నాటికలో ఓ సన్నివేశం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** యువత మత్తు అనే విషవలయంలో చిక్కితే జీవితమే నాశనం అవుతుందని, తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా దానికి దూరంగా ఉండాలని టాస్క్‌ఫోర్స్ అదనపు కమిషనర్ కేవీ శ్రీనివాస రావు విద్యార్థులకు సూచించారు. నగర టాస్క్‌ఫోర్స్, కొత్తపేట పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో యాంటీ డ్రగ్ వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ప్రముఖ సైక్రియాట్రిక్ కృష్ణదాస్ న్యాయవాది టీఆర్.అశోక్‌కుమార్, సైకాలజిస్టు జి. శంకరరావు, కేబీఎన్ కళాశాల ప్రిన్సిపల్ వరప్రసాద్‌లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు మత్తు పదార్థాలను దూరంగా ఉండాలని ప్రదర్శించిన 'నీకోసం నువ్వే మారాలి' అనే నాటిక అందరినీ ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏసీపీలు జీవీ.రమణ మూర్తి, వీఎస్ఎన్.వర్మ, కొత్తపేట సీఐ ఎం.డి.ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**భవానీపురం, న్యూస్‌టుడే:** మాదక ద్రవ్యాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని పశ్చిమ ఏసీపీ హనుమంతరావు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా భవానీపురం పోలీసుస్టేషన్ ఆధ్వర్యంలో ప్రదర్శనను నిర్వహించారు. స్టేషన్ నుంచి స్వాతి సెంటర్ వరకు ప్రదర్శన సాగింది. స్వాతి సెంటర్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు. సీఐ మురళీకృష్ణ, ఎస్ఐలు, మహిళా మిత్ర సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Date : 20/12/2020 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI. ) PageNo :

# ANTI-DRUG DRIVE PROGRAMME
## (In view of Anti-Drug Awareness Week)

## In Association with AP Task Force

## 19th December, 2020.

An Anti-Drug Awareness Programme was conducted in view of Anti-Drug Awareness Week to the students of Under Graduate & Post-Graduate to create awareness about the harmful effects of drug usage. A Rally was also conducted on 18th December, 2020 to create awareness among the people in and around the college. This program is arranged in corporation with in association with 'AP Task Force' on 19th December, 2020.

The programme began at 11 A.M in the college campus. The chief-guest, Dr. K. V. Srinivasa Rao, A.D.C.P, Task Force, Guest of Honour Dr. P. Krishna Das, Psychiatrist, inaugurated the programme and interacted with the students about the importance of campus community to prevent alcohol and drug related incidents. An awareness talk by against drug abuse was given by the Dr. P. Krishna Das to the students. Principal Sri E. Vara Prasad addressed the students about 'ill effects of drug and alcohol consumption. Students were advocated to stand against alcohol and drugs by explaining the harmful effects of drug usage. A skit about drug usage effects was performed by students. After the successful completion of the programme guests were felicitated by the Principal Sri E. Vara Prasad.